LVPEI
So that all may see

# వార్తలు @
## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

ఆగష్టు 2016

### ఎల్‌విపిఇఐ విశాఖపట్నంకు ఎన్ఏబిహెచ్ గుర్తింపు

విశాఖపట్నంలోని ఎల్‌విపిఇఐ జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణానికి 2016 జూలై 3వ తేదీన నేషనల్ అక్రెడిషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ (ఎన్ఏబిహెచ్) గుర్తింపు లభించింది.

### విశాఖపట్నం ప్రాంగణం దశవార్షికోత్సవాలు

విశాఖపట్నంలోని జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణం తన దశవార్షికోత్సవాన్ని 2016 జూలై 7వ తేదీన జరుపుకున్నది. జీఎంఆర్ ఫౌండేషన్ సీఈవో డా వి రఘునాథన్ ముఖ్య అతిథిగా మరియు సింబియోసిస్ టెక్నాలజీస్ సీఈవో శ్రీ నరేష్ గౌరవఅతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా రెండు అత్యంత ప్రభావశీల వైజ్ఞానిక సమావేశాలను నిర్వహించారు.





లుకింగ్ ఇంటు ది ఐ – జూలై 2వ తేదీన నిర్వహించిన ఈ సమావేశంలో శుక్లాలకు సంబంధించిన ప్రత్యక్ష శస్త్రచికిత్సలు మరియు విడియో సెషన్లు ముఖ్యభాగాలు.

లుకింగ్ బియాండ్ ది ఐ – 'ఐ అండ్ సిస్టెమిక్ డిజీసెస్' అంశంపై ఈ ప్రత్యేక 5వ సమావేశం జూలై 3వ తేదీ జరిగింది.

### 'ఇంజనీరింగ్ ది ఐ' వర్క్‌షాప్



సృజన సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ వారి 'ఇంజనీరింగ్ ది ఐ' 4వ ఎడిషన్ వర్క్‌షాప్ 2016 జూలై 3–9 తేదీలలో ఎంఐటీ మీడియా లాబ్ మరియు సియెన్ట్ సహకారంతో నిర్వహించబడింది. ఈ సంవత్సరం తేజ్ కొహ్లి కార్నియల్ ఇన్స్టిట్యూట్ (టికెసిఐ) – సృజన ప్రారంభ పురస్కారం కార్నియా ఆకృతిని కొలిచే ఒక చిన్న పరికరానికి లభించింది. ఈ పరికరం సృజనలో టీకెసిఐ మద్దతుతో రూపొందించబడుతుంది. తెలంగాణా ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శ్రీ రాజీవ్ శర్మ కార్యక్రమ ముఖ్య అతిథి. ఒక గ్రామీణ ఆవిష్కర్త శ్రీ చింతకింద మల్లేశం మరియు ప్రొఫెసర్ రమేష్ రస్కర్ నేతృత్వంలో ఎంఐటీ మీడియా లాబ్ బృందం కూడా ఇందులో పాల్గొన్నారు.

### ఐ కాన్ సర్ 2016



ది ఆపరేషనల్ ఐసైట్ యూనివర్సల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఐ కాన్సర్ జూలై 9వ తేదీన ఎల్‌విపిఇఐలో నిర్వహించిన సమావేశంలో ఫ్లోరిడాలోని బాస్కం పాల్మర్ ఇన్స్టిట్యూట్‌కు చెందిన డా కేరల్ ఎల్ కార్ప్ 'ఆక్యులర్ సర్ఫేస్ స్క్వామాస్ నియోప్లాసియా: నావెల్ అప్రోచ్ టు డయాగ్నసిస్, ఇమేజింగ్ అండ్ ట్రీట్మెంట్' అనే అంశంపై ప్రధానోపన్యాసాన్నిచ్చారు. దీనికి భారతదేశం నలుమూలలనుంచి మరియు పొరుగు దేశాలనుంచి 125 మంది ప్రతినిధులు వచ్చారు.

### ఓపిఏఐ 2016 మధ్యంతర సమావేశం



జూలై 10వ తేదీ జరిగిన ఆక్యులోప్లాస్టీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఓపిఏఐ) 2016 మధ్యంతర సమావేశంలో శంకర నేత్రాలయలో ప్రొఫెసర్ ఎమిరేటస్, ఆక్యులోప్లాస్టిక్ సర్జరీ మరియు చెన్నైలోని అపోలో ఆసుపత్రులలో సీనియర్ కన్సల్టెంట్, ప్లాస్టిక్ సర్జరీ ప్రొఫెసర్ నిర్మలా సుబ్రమణియన్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఇందులో 125 ప్రతినిధులు పాల్గొన్నారు.

### నెల్లూరు కేంద్రంలో మొట్టమొదటి కార్నియా మార్పిడి



ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లా వెంకటాచలంలోని స్వర్ణ భారత్ ఐ సెంటర్లో జూలై 1వ తేదీన మొట్టమొదటి కార్నియా మార్పిడి శస్త్రచికిత్స చేసారు. జిల్లాలోని మర్లపూడికి చెందిన 66 ఏళ్ల కె వెంకటాచలంకు విఫలమైన మార్పిడుల చరిత్ర ఉన్నది. పెద్ద వయసు మరియు ఆర్థిక సమస్యల వలన ఆయన ఆశ వదులుకున్నారు. ఇటీవల కంటినొప్పితో డాక్టర్లను సంప్రదించడానికి ఆయన నెల్లూరులోని ద్వితీయ శ్రేణి కేంద్రానికి వచ్చినప్పుడు కార్నియా మార్పిడి విజయశాతాన్ని పెంచడానికి డా సి జగదీశ్ రెడ్డి ఆయనకు ఒక డిఎస్ఈకె శస్త్రచికిత్స చేసారు.

### గౌరవాలు & పురస్కారాలు



ఎస్ శివాజీ "పోలార్ సైన్సెస్ అండ్ క్రయోస్ఫియర్" రంగంలో చేసిన అత్యుత్తమ కృషికి భారత ప్రభుత్వ భూ శాస్త్రాల మంత్రిత్వశాఖచే 2016 సంవత్సర జాతీయ పురస్కారాన్ని గెలుచుకున్నారు.

2016 జూన్ 29 నుంచి జూలై 1 వరకూ జెనీవాలోని ప్రపంచ ఆరోగ్య సంస్థలో శుక్లాల నిర్వహణకై సాధ్యమవగల అత్యుత్తమ వ్యూహాలను చర్చించిన 12 ప్రముఖ అంతర్జాతీయ నిపుణులలో రోహిత్ ఖన్నా ఒకరు. అందుబాటు మరియు పరిధులను మెరుగుపరచడానికి శుక్ల శస్త్రచికిత్సా సేవల ఆర్థిక మద్దతుకై అత్యుత్తమ వ్యూహాలను గురించి ఆయన ప్రసంగించారు.

గట్టు నరేష్ తీసిన, ఆఫ్తాల్మిక్ ఫోటోగ్రాఫర్స్ సొసైటీ ఎగ్జిబిట్‌చే స్వీకరించబడిన ఐదు ఫోటోలను జూలై 10వ తేదీన న్యూ ఒర్లియాన్స్‌లో జరిగిన ఏఎస్‌సిఆర్ఎస్–ఏఎస్ఓఏ వార్షిక సింపోజియం & కాంగ్రెస్‌లో ప్రదర్శించారు. అందులో మూడు "గౌరవ ప్రస్తావన" గెలుచుకున్నాయి, మిగిలిన రెండూ మొదటి మరియు మూడవ బహుమతులను గెలుచుకున్నాయి.

జూలై 2–3 తేదీలలో చెన్నైలో జరిగిన ఇంట్రాక్యులర్ ఇంప్లాంట్ & రిఫ్రాక్టివ్ సొసైటీ, ఇండియా (ఐఐఆర్ఎస్ఐ) సమావేశంలో నూతన ప్రక్రియ/ఆవిష్కరణలో పూర్వ విద్యార్థి కె వి రవికుమార్ తీసిన వీడియో రెండవ స్థానంలో నిలిచింది.

### వార్షికోత్సవాలు

9వ వార్షికోత్సవం – స్వర్ణభారత్ ఐ సెంటర్, వెంకటాచలం, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్; జూలై 1

10వ వార్షికోత్సవం – చిన్న గంజాం విజన్ సెంటర్, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్; జూలై 12

3వ వార్షికోత్సవం – బుట్టాయగూడెం విజన్ సెంటర్, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్; జూలై 21

3వ వార్షికోత్సవం – సంతనూతలపాడు విజన్ సెంటర్, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్; జూలై 22

10వ వార్షికోత్సవం – బల్లికురవ విజన్ సెంటర్, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్; జూలై 22

### అతిథులు / వార్తలు

ప్రొఫెసర్ దీపక్ పి ఎడ్వర్డ్, విల్మర్ ఐ ఇన్స్టిట్యూట్, జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్, బాల్టిమోర్, యూఎస్ఏ & కింగ్ ఖలేద్ ఐ స్పెషలిస్ట్ హాస్పిటల్, రియాద్, కింగ్డమ్ ఆఫ్ సౌదీఅరేబియా – భుబనేశ్వర్ ప్రాంగణంలో అతిథి ఉపన్యాసం: 'పాథాలజీ ఆఫ్ గ్లకోమా'; జూలై 5

శ్రీ అరుణ్ తివారి, డా కలాం ప్రథమ వర్ధంతి సందర్భంగా అతిథి ఉపన్యాసం: 'డా అబ్దుల్ కలాంకు నివాళులు'; జూలై 27

డా గుళ్ళపల్లి ఎన్ రావ్, ప్రొఫెసర్ హోల్డేన్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ప్రసంగం: 'ప్రొఫెసర్ బ్రియన్ హోల్డేన్‌కి నివాళులు'; జూలై 27

శ్రీ అరుణ్ చంద్రు, పండోరం టెక్నాలజీస్, బెంగుళూరు; అతిథి ఉపన్యాసం: '3డి ప్రింటింగ్ ఇన్ హెల్త్ కేర్'; జూలై 28

## ఆశా కుడ్యాన్ని ప్రారంభించిన సిమి గరేవాల్



నటి మరియు చర్చా కార్యక్రమ అతిథేయి సిమి గరేవాల్ ఎల్‌విపిఇఐలో జూలై 18వ తేదీన కంటి కాన్సరును అధిగమించిన పిల్లల చేతిముద్రల కూర్పు 'ఆశా కుడ్యం'ను ఆవిష్కరించారు. ప్రసాద్ ఫిలిం లాబొరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు ఎల్‌విపిఈఐ బోర్డు సభ్యులు శ్రీ రమేష్ ప్రసాద్ కూడా ఇందులో పాల్గొన్నారు.



## బళ్ళారి నగర కేంద్రం ప్రారంభం

ఎల్‌విపిఇఐ వారి బళ్ళారి నగర కేంద్రం 'ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ - వై మహాబలేశ్వరప్ప మెమోరియల్ ఐ సెంటర్' జూలై 26వ తేదీన ప్రారంభించబడింది. ఈ కార్యక్రమంలో కేంద్ర సమర్థకులు శ్రీ వై బసవరాజ్, ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి బళ్ళారి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ చేతన్ ఆర్.

## ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమం



ఎల్‌విపిఇఐ ఆరంభించిన రాయగడ చైల్డ్ సైట్ కార్యక్రమంలో భాగంగా జూలై 12వ తేదీన ఒక ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడినది. రాయగడ సబ్ కలెక్టర్ శ్రీ మురళీధర్ స్వైన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిబిసిఎస్ డిపిఎం డా ఎం సురేష్ కుమార్ మరియు సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ ప్రదీప్ బెహరా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మంచి వైద్య పద్ధతులలో శిక్షణ

జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణ సిబ్బంది మరియు ఎథిక్స్ కమిటీ సభ్యులకు జూలై 24వ తేదీన మంచి వైద్య పద్ధతులలో ఒక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్తర ప్రదేశ్ నోయిడాలోని ఎక్సెల్ లైఫ్ సైన్సెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా సౌరెన్ దాస్ ఈ కార్యక్రమ శిక్షకులు.

## సి ఎస్ భాస్కరన్ ఎండోమెంట్ ఉపన్యాసం

జూలై 4వ తేదీన భువనేశ్వర్ ప్రాంగణంలో డా దీపక్ పి ఎడ్వర్డ్ (విల్మర్ ఐ ఇన్స్టిట్యూట్, జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్, బాల్టిమోర్, యూఎస్ఏ & కింగ్ ఖాలెద్ ఐ స్పెషలిస్ట్ హాస్పిటల్, రియాద్, కింగ్డమ్ ఆఫ్ సౌదీ అరేబియా) 'ప్రైమరీ కాన్జెనీటల్ గ్లకోమా: పాథోఫిజియాలజీ అండ్ సర్జికల్ పర్ల్స్ - లెసన్స్ లెర్న్ట్ ఫ్రం ఆఫ్తాల్మిక్ పాథాలజీ' అనే అంశంపై సి ఎస్ భాస్కరన్ ఎండోమెంట్ ఉపన్యాసాన్ని వెలువరించారు.



## ఆఫ్తాల్మిక్ పరికరాలకై ఎస్ బి ఐ విరాళం

తమ సామాజిక వితరణ కార్యక్రమం ద్వారా ఉచిత రోగుల కొరకు ఆఫ్తాల్మిక్ పరికరాలకై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జూలై 28వ తేదీన 115.37 లక్షల రూపాయల విరాళాన్ని అందజేసింది. ఈ సందర్భంగా ఎస్ బి ఐ అధ్యక్షులు శ్రీమతి అరుంధతి భట్టాచార్య ఒక ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత మరియు ఎల్‌విపిఇఐ ట్రస్టీ శ్రీ రమేష్ ప్రసాద్ మరియు ఎస్ బి ఐ సిజిఎం శ్రీ హర్దయాల్ ప్రసాద్ కూడా పాల్గొన్నారు.

## దాతలు - జూలై

**హైదరాబాద్**
అనసూయ
ఎ మీనాక్షి సుందరి
జె సుబ్బారావు
కొండా వెంకట నాగరాజు
పి జయసూర్య
పి వి చలపతిరావు
వి ఆనంద స్వరూప్
ఎ ఎస్ చౌదరి,
నవ భారత్ ఫౌండేషన్

**భువనేశ్వర్**
మానవ జలన్
రాహుల్ డే
స్మృతిరంజన్ రౌత్
మార్గ్నం సీ ఫుడ్స్ లి.

**విశాఖపట్నం**
అత్తిలి అప్పలరాజు
ఎ జానకిరాం
బి దొరైస్వామి
డి భూషణరావు
జలగం ప్రసాద్
ఎం శ్యామసుందరరావు
రెడ్డి చక్రారావు

**వరంగల్**
కీర్తి రాజేంద్రప్రసాద్

**తూర్పు గోదావరి**
బర్నాల జగన్నాధ రావు

**బరోటివాలా**
కమ్లా ఓలియో ప్రై.లి.

**కోచి**
జోయ్‌అలుక్కాస్ ఫౌండేషన్

**కాన్పూర్**
నిధి బాజ్పాయ్

**కోల్‌కత్తా**
దేవ్యాని వోరా &
జయంతి సేన్

**ముంబై**
శ్రీ కుడిలాల్ గోవింద్రం
సెఖారియా ఫౌండేషన్
శ్రీ గోవింద్రం సెఖారియా
చారిటీ ట్రస్ట్

## అతిథులు / వార్తలు

డా నహీద్ వలీ ఖాన్, పీహెచ్‌డీ, అసిస్టెంట్ ప్రొఫెసర్, యూనివర్సిటీ ఆఫ్ మిషిగన్, కెల్లాగ్ ఐ సెంటర్ - డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆప్తల్మాలజీ అండ్ విజువల్ సైన్సెస్; భువనేశ్వర్ ప్రాంగణంలో అతిథి ఉపన్యాసం: 'ఇన్హెరిటెడ్ రెటినల్ డీజనరేషన్: ఎస్సెన్షియల్ క్లినికల్ కన్సిడరేషన్స్ ఫర్ ఎస్టాబ్లిషింగ్ థెరపిటిక్ ఇంటర్వెంషన్స్'; జూలై 26

డా శ్రీనివాస్ కె రావు, దర్శన్ ఐ క్లినిక్ & సర్జికల్ సెంటర్, చెన్నై, తమిళనాడు; విశాఖపట్నం ప్రాంగణంలో సీఎంఈకి ముఖ్య అతిథి - 'లుకింగ్ ఇంటు ది ఐ'; జూలై 2-3

డా సురేష్ ఆదిమూలం, ఆదిమ్స్ సెంటర్ ఫర్ రుమటాలజీ అండ్ పెయిన్ మేనేజ్మెంట్, విశాఖపట్నం; డా సుమన్ దాస్, క్వీన్స్ ఎన్నారై హాస్పిటల్, విశాఖపట్నం; డా ఎం వంశీ కృష్ణ, క్వీన్స్ ఎన్నారై హాస్పిటల్, విశాఖపట్నం; డా ఆర్ మదన్ మోహన్, వైజాగ్ హెమటాలజీ సెంటర్, విశాఖపట్నం; డా రవి మోహన్, ఆంధ్రా మెడికల్ కాలేజీ & కింగ్ జార్జి హాస్పిటల్, విశాఖపట్నం; డా ఎ మైథిలి, ఆంధ్రా మెడికల్ కాలేజీ & కింగ్ జార్జి హాస్పిటల్, విశాఖపట్నం; డా బి రాజశేఖర్, ఒమ్నీ ఆర్ కె సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, విశాఖపట్నం; డా జి రాకేష్, కేర్ హాస్పిటల్స్, విశాఖపట్నం; డా జి రఘురాం రావ్, ఆంధ్రా మెడికల్ కాలేజీ, విశాఖపట్నం; డా కె రాధాకృష్ణ, ఒమ్నీ ఆర్ కె సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, విశాఖపట్నం; డా టి సురేష్, ఇందూస్ హాస్పిటల్, విశాఖపట్నం; డా వి సత్యనారాయణ, కింగ్ జార్జి మెడికల్ కాలేజీ & ఛైర్మన్, ఇందూస్ హాస్పిటల్స్, విశాఖపట్నం; డా వాడవల్లి శ్రీనివాస్, రంగరాయ మెడికల్ కాలేజీ, కాకినాడ; విశాఖపట్నం ప్రాంగణంలోని సీఎంఈకి అతిథి అధ్యాపకులు - 'లుకింగ్ బియాండ్ ది ఐ - V'; జూలై 3

రమేష్ రస్కర్, బెత్ జోనిస్, మార్గరెట్ చర్చ్, ఎం ఐ టీ లాబ్, యూఎస్ఏ; శ్రీనివాస్ కొల్లిపర, శృతి మురుగన్, టి-హబ్, హైదరాబాద్, పాట్ క్రెన్, పాల్ డెవో, నికి థామస్, క్రైగ్ హాన్సన్, వి ఎస్ వి గ్లోబల్; 'ఇంజనీరింగ్ ది ఐ' వర్క్ షాపు; జూలై 3-9

డా సునీల్ కె సింగ్, కన్సల్టెంట్ ఐ సర్జన్, ప్రెసిషన్ ఐ కేర్, అలీగంజ్, లక్నో; ప్రొఫెసర్ నిర్మల్ కె గంగూలీ, డిస్టింగ్విష్డ్ బయోటెక్నాలజీ ప్రొఫెసర్, ట్రాన్స్లేషనల్ హెల్త్ సైన్స్ & టెక్నాలజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యునాలజీ, న్యూ ఢిల్లీ; డా ఏ వీ రామారావు, ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, ఏవీఆర్ఏ లాబొరేటరీస్ ప్రై లి, హైదరాబాద్; డా అజిత్ రంగ్నేకర్, డీన్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాద్; శ్రీ రమేష్ ప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్, ప్రసాద్ ఫిలిం లాబొరేటరీస్ లి. హైదరాబాద్; శ్రీ శ్యామల్ గుప్తా, ముంబై; డా విజయలక్ష్మి రవీంద్రనాథ్, ప్రొఫెసర్ & ఛైర్, సెంటర్ ఫర్ న్యూరో సైన్స్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగుళూరు; డా వి రఘునాథన్, సీఈఓ, జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, బెంగుళూరు; విశాఖపట్నం జిఎంఆర్‌వీ ప్రాంగణంలో బోర్డు సభ్యుల సమావేశం; జూలై 7

ఎం హెచ్ దాల్మియా, ఒరిస్సా సిమెంట్ లిమిటెడ్ (ఓసిఎల్); కార్ ప్రాంగణం సందర్శన; 8 జూలై

ఛేంజ్ మేనేజ్మెంట్ పై రెండవ పరివర్తన్ వర్క్‌షాప్ జిఎంఆర్‌వి ప్రాంగణం, విశాఖపట్నంలో నిర్వహించబడింది; 12-13 జూలై